


PRGI NO: TGTEL/25/A5314

# అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య




మంచిర్యాల హైదరాబాద్ రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | గురువారం 24, సెప్టెంబర్ 2026 | సంపుటి :1 సంచిక : 249 | పేజీలు : 8 , వెల.2.00



ఎన్నికల కమిషన్‌లో విభేదాలపై

## దుమారం.. ఖండించిన ఈసీ

కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ)లో విభేదాలు తలెత్తాయన్న వార్తలు దుమారం రేపుతున్న నేపథ్యంలో.. ఎన్నికల సంఘం వర్గాలు స్పందించాయి. ఆ ఆరోపణల్ని ఖండిస్తూ.. ఎన్నికల కమిషనర్ల మధ్య ఎలాంటి అధికారిక విభేదాలూ లేవని తెలిపాయి. కమిషనర్లు చేసిన కొన్ని పరిశీలనలను మాత్రమే అధికారులు పరిశీలించారని పేర్కొన్నాయి. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ సహా ఈసీలు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అభిప్రాయాలతోనే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నట్టు వెల్లడించాయి. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ(సర్) సహా అన్ని నిర్ణయాలూ ముగ్గురు కమిషనర్ల ఆమోదంతో, ఏకాభిప్రాయంతోనే జరిగాయని స్పష్టం చేశాయి.

2



హానికర ఉత్పత్తుల ప్రచారంపై

## రాష్ట్రపతి ముర్ము కీలక వ్యాఖ్యలు

సినీ నటులు తమకున్న ప్రజాదరణను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఆరోగ్యానికి హాని కలిగించే ఉత్పత్తులను ప్రచారం చేసే ముందు వారు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని సూచించారామె. అయితే.. ముర్ము వ్యాఖ్యలపై సామాజిక మాధ్యమాల్లో చర్చలు జోరందుకున్నాయి. హానికరమన్న ప్రొడక్ట్సను ప్రచారం చేయొద్దని చెబుతున్నప్పుడు.. వాటి తయారీ, విక్రయాలపై ప్రభుత్వాలు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. కాగా.. నిన్న(మంగళవారం) 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల కార్యక్రమంలో భాగంగా.. రాష్ట్రపతి ముర్ము సినీ ప్రముఖులను ఉద్దేశించి మాట్లాడారు.

2



2

పీఓకేలో మారణహోమంపై


## దర్యాప్తు జరగాలి..

పీఓకేలో సామాన్య పౌరుల్ని పాక్ దళాలు అన్యాయంగా పొట్టన పెట్టుకుంటున్నాయని ఓ కశ్మీరీ యువతి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మారణహోమంపై స్వతంత్ర దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాద బాధితుల కోసం పనిచేసే ఏటీవీకే సంస్థ తరఫున తస్లీమా అఖ్తర్ జెనీవాలోని ఐక్యరాజ్య సమితి మానవహక్కుల మండలి 63వ సమావేశంలో తాజాగా ప్రసంగించారు. తమ కనీస హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న పౌరుల్ని పాక్ దళాలు చంపేస్తున్నాయని మండిపడ్డారు. ఈ మధ్య కాలంలో పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో జాయింట్ ఆవామీ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసనలు జరుగుతున్నాయని తీసుకెళ్లారు.



# పాలమూరుకు ఉపశమనం..

తెలంగాణలోని జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదలకు కర్ణాటక సర్కార్ అంగీకారం తెలిపింది. అల్మట్టి నుంచి మూడు టీఎంసీల నీటిని విడుదల చేసేందుకు కర్ణాటక సీఎం డీకే శివకుమార్ సానుకూలంగా స్పందించారు. అంతర్‌రాష్ట్ర జలాల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ బృందం.. కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో సమావేశం అయ్యారు. ఈ భేటీలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు జి. మధుసూదన్ రెడ్డి, మేఘరెడ్డి ఉన్నారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ఆల్మట్టి నుంచి జూరాలకు నీటిని విడుదల చేయాలని ఇప్పటికే మంత్రులు వినతిపత్రం సమర్పించిన విషయం తెలిసిందే.



- నీటి విడుదలకు కర్ణాటక గ్రీన్ సిగ్నల్..
- అంతర్‌రాష్ట్ర జలాల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ బృందం..
- కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో సమావేశం
- మంత్రుల విజ్ఞప్తికి కర్ణాటక సీఎం అంగీకరించారు
- నీటి విడుదలలో ఆలస్యం చేయకుండా వెంటనే చర్యలు
- సీఎం రేవంత్‌రెడ్డి నిన్న తనకు ఫోన్ చేశారు
- అసెంబ్లీలో ఉండటంతో రేవంత్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడలేకపోయా
- కర్ణాటక సీఎం డీకే శివకుమార్

2 లో..

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది..

## రాష్ట్రంలో కరెంట్ పోయింది: కేటీఆర్



2

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది.. రాష్ట్రంలో కరెంట్ పోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే కరెంట్ ఉండదని తాము ముందే చెప్పామని ఆయన గుర్తు చేశారు. తాము అప్పుడు చెప్పిందే ప్రస్తుతం జరుగుతోందని అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



2

## వికారాబాద్‌లో దారుణం.. చిన్నారులతో అసభ్యంగా ప్రవర్తించిన టీచర్..

ఎన్నికల సంఘంపై ప్రియాంక,

## రాహుల్, ఖర్గే ఘాటు వ్యాఖ్యలు

2




ఈసీ నియామక చట్టంపై


## సుప్రీంలో భిన్న తీర్పులు

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (జజుజ), ఇతర ఎన్నికల కమిషనర్ల (జుజ) నియామకానికి సంబంధించిన 2023 కొత్త చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో భిన్న తీర్పు (రాజూశ్రీఙ్ ఎవతీసఱఖ్) వెలువడింది.



2

## 'ది ప్యారడైజ్' కోసం నాని ప్రత్యేక విజ్ఞప్తి.. సీఎం రేవంత్ స్పందన ఇదే



'ది ప్యారడైజ్' సినిమాకు సంబంధించి నేచరల్ స్టార్ నాని చేసిన ప్రత్యేక విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. అభినందనలు తెలియజేశారు.

# ఆయుర్వేద వైద్యంతో సంపూర్ణ ఆరోగ్యం.

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య





అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 23. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.

మంచిర్యాల జిల్లా:సెప్టెంబర్ 23, 2026:ఆయుర్వేదంతో ఆరోగ్యకరమైన భవిష్యత్తు ఉంటుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. 11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన మెగా ఆయుర్వేద వైద్య శిబిరానికి హాజరై శిబిరంలో అందిస్తున్న ఆయుర్వేద వైద్య సేవలు, వివిధ ఆయుర్వేద ఔషధాలను పరిశీలించి, వాటి వినియోగం, ప్రయోజనాల గురించి ఆయుర్వేద వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణలో ఆయుర్వేదం ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని, ఆయుర్వేద వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. జీవనశైలి మార్పుల కారణంగా వచ్చే రక్తపోటు, మధుమేహం తదితర అసంక్రమణ వ్యాధుల నియంత్రణలో ఆరోగ్యకరమైన ఆహారం, క్రమబద్ధమైన జీవన విధానం, వ్యాయామం, యోగా, ధ్యానం వంటి అలవాట్ల ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని, జిల్లాలోని 12 ఆయుర్వేద ఆసుపత్రుల ద్వారా ప్రజలకు ఆయుర్వేద వైద్య సేవలు అందించడం తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న సదరం శిబిరాన్ని సందర్శించి నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, అందిస్తున్న సేవల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్యాంపుకు సంబంధించిన రికార్డులు, పత్రాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సదరం శిబిరానికి వచ్చిన సికిల్ సెల్, ఎనీమియా బాధితులు, వారి తల్లిదండ్రులకు కూడా ఆయుర్వేద వైద్యం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్, ప్రభుత్వ ఆసుపత్రి ఆర్.ఎం.ఓ. డా. శ్రీధర్, జిల్లా ఆయుర్వేద వైద్యాధికారి డా.నీరజ, జిల్లా ప్రోగ్రాం అధికారి రవీందర్ రాథోడ్, ఆయుష్ వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పూర్తి స్థాయి ఏర్పాట్లు

-జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య.



అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 23. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.

మంచిర్యాల:జిల్లాలోని బెల్లంపల్లి మండలంలోని గణేష్ నిమజ్జన ప్రాంతాలను సందర్శించి భక్తులు, ప్రజలకు కల్పించిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. నిమజ్జన ప్రాంతంలో ఏర్పాటు చేసిన బారికేడింగ్, లైటింగ్, త్రాగునీరు, భద్రతా ఏర్పాట్లు, తదితర సౌకర్యాలను పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా జరిగేలా పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ ఇతర సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని, నిమజ్జన ప్రాంతాల వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్త ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. అనంతరం సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, విద్యా బోధన తీరు, మధ్యాహ్న భోజన నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పరిశీలించారు. మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు సంబంధించి సమర్పించిన ధ్రువపత్రాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని, హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అఖిలభారత విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో గణేశునికి ప్రత్యేక పూజలు

జన్నారం ప్రతినిధి :అర్జున్ సమాచారం సెప్టెంబర్ 23 :

జన్నారం మండలంలోని పొనకల్ గ్రామపంచాయతీలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత విశ్వకర్మ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ దంపతులు పూజలో పాల్గొని గణేశునికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. ఈ సందర్భంగా గణపతికి పుష్పాలు, పండ్లు సమర్పించి మంగళహారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు, సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.



# అక్రమంగా సరిహద్దు దాటి మస్కట్ నుంచి దుబాయికి

## దుబాయి జైల్లో మగ్గుతున్న జగిత్యాల జిల్లా వాసి

జగిత్యాల ప్రతినిధి :: అర్జున్ సమాచారం సెప్టెంబర్ 23::




లాయర్ ను నియమించి, స్వదేశానికి రప్పించాలని 'సీఎం ప్రవాసీ ప్రజావాణి'ని ఆశ్రయించిన కుటుంబంజగిత్యాల జిల్లా బీమారం మండలం మోత్కురావుపేట గ్రామానికి చెందిన ఏగుర్ల మల్లేశం గత ఆరు నెలలుగా దుబాయి జైలులో ఉన్నారు. మార్చి 8న దుబాయిలో జరిగిన తనిఖీల సందర్భంగా అక్కడి పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు.ఎనిమిది ఏళ్ల క్రితం... 2018లో ఉపాధి కోసం ఓమాన్‌లోని మస్కట్‌కు వెళ్లిన మల్లేశం, కొందరి తప్పుడు సలహాలతో ఓమాన్--యూఏఈ ఎడారి సరిహద్దును భూమార్గంలో దాటి, దుబాయిలోకి అక్రమంగా ప్రవేశించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.దుబాయిలోని భారత కాన్సులేట్ ద్వారా న్యాయవాదిని నియమించి, మల్లేశానికి న్యాయ సహాయం అందించడంతో పాటు, జైలు నుంచి విడుదల చేసి స్వదేశానికి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన భార్య లత మంగళవారం (22.09.2026) హైదరాబాద్ బేగంపేటలోని ప్రజాభవన్‌లో నిర్వహించిన 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' లో ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి పేరిట వినతిపత్రం సమర్పించారు.ఇదే విషయంపై గతంలో మే 1న కూడా దరఖాస్తు చేసుకున్నానని, అయితే 'మదద్' పోర్టల్‌లో నమోదైన తన ఫిర్యాదును భారత ప్రభుత్వం/భారత రాయబార కార్యాలయం తరపున మూసివేశారని ఆమె వాపోయారు. మల్లేశం భార్య లత, తల్లి బచ్చవ్వలను రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ చైర్‌పర్సన్, సీఎం ప్రజావాణి ఇన్‌చార్జి గద్వాల విజయలక్ష్మి పరామర్శించి, తగిన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్ అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్లు స్వదేశ్ పరికిపండ్ల, నంగి దేవేందర్ రెడ్డి, 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' లైజన్ ఆఫీసర్ భార్గవి నద్దునూరి, వాలంటీర్లు మహ్మద్ బషీర్ అహ్మద్, కత్రి పద్మారాణి, మోత్కురావుపేట సర్పంచ్ ఎనుగుల లచ్చయ్య, గ్రామ ప్రముఖుడు బూమల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజాపూర్‌లో అవార్డు ప్రక్రియపై గందరగోళం

## ఒకే గ్రామానికి రెండు అవార్డులు ఎందుకు? -- గ్రామస్థుల ప్రశ్న

## నంబర్లు ఉన్నా ఖాళీ స్థలాలుగా నమోదు చేయడంపై ఆందోళన

రాజాపూర్: పెద్దపల్లి, అర్జున్ సమాచారం డెస్క్, సెప్టెంబర్ 23.

సింగరేణి సంస్థకు భూముల స్వాధీనం ప్రక్రియలో భాగంగా రాజాపూర్ గ్రామంలో జరుగుతున్న సర్వే, అవార్డు ప్రక్రియపై గ్రామస్థుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఒకే గ్రామానికి సంబంధించి రెండు అవార్డులు రూపొందించడంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.గ్రామస్థుల వివరాల ప్రకారం, కొన్ని ఇళ్లకు ఇప్పటికే ౼ఎ నంబర్లు ఉన్నప్పటికీ, సంబంధిత స్థలాలను ఖాళీ స్థలాలుగా చూపించారని వారు ఆరోపిస్తున్నారు. మరోవైపు ౸ాచీ నంబర్లు ఇచ్చిన కొన్ని ప్రాంతాల విషయంలో కూడా తమను గ్రామానికి సంబంధం లేని వారిగా చూపించే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలోని ఇళ్లకు ఆనుకుని ఉన్న ఖాళీ స్థలాలు, చెట్లు, బావులు, ఇతర నిర్మాణాలు మరియు ప్రజల వినియోగంలో ఉన్న భూములకు సంబంధించిన వివరాలు పూర్తిస్థాయిలో నమోదు కాలేదని గ్రామస్థులు చెబుతున్నారు. సర్వే సమయంలో తమ అభ్యంతరాలు, వాస్తవ పరిస్థితులను అధికారులు పూర్తిగా పరిశీలించాలని వారు కోరుతున్నారు.

### అధికారుల నుంచి స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్

గ్రామంలో భూముల సర్వే, ౨ాచీ, ౨ాణ, ౼ఎ, ౸ాచీ వంటి నమోదులపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేలా సంబంధిత అధికారులు సమావేశం ఏర్పాటు చేసి ప్రతి అంశంపై స్పష్టమైన వివరణ ఇవ్వాలని గ్రామస్థులు కోరుతున్నారు."గ్రామానికి సంబంధించిన ప్రతి ఇల్లు, చెట్టు, బావి, ఇంటి పక్కన ఉన్న భూమి తదితర ఆస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాస్తవ వివరాలన్నీ అవార్డులో నమోదు చేస్తే తాము పూర్తిగా సహకరిస్తాం" అని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

### సహకరించేందుకు సిద్ధంగా ఉన్నా సమస్యలు ఎందుకు?



సింగరేణి సంస్థకు భూముల స్వాధీనం ప్రక్రియలో తాము సహకరిస్తామని గ్రామస్థులు చెబుతున్నప్పటికీ, సర్వే మరియు అవార్డు ప్రక్రియలో ఏర్పడుతున్న గందరగోళం కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.తమ సమస్యలకు పరిష్కారం లభించకపోతే ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు వంటి ఆందోళనలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందుగానే గ్రామస్థులతో సమావేశమై ప్రతి కుటుంబానికి సంబంధించిన ఆస్తులు, హక్కులు, పరిహారం తదితర అంశాలపై స్పష్టత ఇస్తే సమస్యలు తలెత్తకుండా పరిష్కరించవచ్చని వారు సూచిస్తున్నారు.

### "సర్వస్వం కోల్పోతున్న కుటుంబాలకు న్యాయం చేయాలి"

భూములు, ఇళ్లు, ఇతర ఆస్తులు కోల్పోతున్న కుటుంబాలకు నిబంధనల ప్రకారం న్యాయం చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. తమ జీవనాధారాన్ని కోల్పోతున్న కుటుంబాలకు సరైన పరిహారం, అర్హతలకు అనుగుణంగా పునరావాసం, ఇతర ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.సింగరేణి సంస్థ ఈ ప్రాంతంలో దీర్ఘకాలికంగా బొగ్గు తవ్వకాల ద్వారా ప్రయోజనం పొందే అవకాశం ఉన్నందున, భూములు కోల్పోతున్న స్థానిక ప్రజల ప్రయోజనాలను కూడా సమానంగా పరిగణించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### ప్రజల డిమాండ్ ఒక్కటే... స్పష్టత, పారదర్శకత

"మేము అభివృద్ధికి, సింగరేణి ప్రాజెక్టుకు సహకరించడానికి సిద్ధంగా ఉన్నాం. అయితే మా ఇళ్లు, భూములు, చెట్లు, బావులు, ఇతర ఆస్తులకు సంబంధించిన వాస్తవ వివరాలను సరిగ్గా నమోదు చేసి, నిబంధనల ప్రకారం న్యాయం చేయాలి" అని రాజాపూర్ గ్రామస్థులు కోరుతున్నారు.అవార్డు ప్రక్రియలో ఉన్న సందేహాలను నివృత్తి చేసి, గ్రామస్థుల సమక్షంలో పూర్తి వివరాలను వెల్లడించి, పారదర్శకంగా ప్రక్రియను కొనసాగించాలని వారు అధికారులను కోరుతున్నారు.

# వినాయక నిమర్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 23. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.

మంచిర్యాల జిల్లా:సెప్టెంబర్ 23, 2026:వినాయక నవరాత్రుల అనంతరం నిర్వహించే నిమర్జన కార్యక్రమాన్ని సామరస్యంతో, ప్రశాంత వాతావరణంలో సజావుగా జరుపుకోవాలని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని దండేపల్లి మండలం గూడెంలో నిమజ్జన ప్రాంతాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, ఎస్ ఐ లతో కలిసి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నిమజ్జన ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. మండలంలోని ద్వారక గ్రామంలో కొనసాగుతున్న షెడ్యూల్డ్ తెగల బాలుర సంక్షేమ వసతి గృహం పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, రిజిస్టర్లు, విద్యా బోధన, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తూ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. 9వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి లతో కలిసి సందర్శించి భోజనశాల, అదనపు గదులు, వంటశాల, సామాగ్రి నిల్వ గది, వసతి సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆహారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని, ప్రభుత్వ విద్యా వ్యవస్థపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ క్రమంలో మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఉన్న ఓటర్లకు అందించిన నోటీసులకు సంబంధించి ఓటర్లు సమర్పిస్తున్న ధ్రువపత్రాలను పరిశీలన పారదర్శకంగా, వేగవంతంగా చేపట్టాలని, అర్హత గల ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి కల్పిస్తున్న సదుపాయాల వివరాలను తెలుసుకున్నారు. గర్భిణులు సమయానుసారంగా అవసరమైన పరీక్షలు చేసుకొని సకాలంలో పౌష్టిక ఆహారం, మందులు తీసుకోవాలని, ప్రసవం ఆసుపత్రిలోని చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. పిల్లలకు అందించవలసిన టీకాలను సకాలంలో అందించాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

# సంపాదకీయం...

## ఫార్మాడ్రగ్స్ మత్తులో యువత

దేశం లోని అనేక రాష్ట్రాల్లో యువత హెరాయిన్ అనే మత్తు పదార్థానికి బానిసలవుతున్నారు. మార్ఫిన్, కోడైన్, ఆక్సికోడోన్, ఫెంటానిల్, హెరాయిన్ అనేవి ఓపియాయిడ్లు. ఇవి మెదడు, నాడీ వ్యవస్థపై ప్రధానంగా నొప్పి తగ్గించడానికి వినియోగిస్తారు. వైద్యపరంగా సరైన మోతాదులో వీటిని వినియోగిస్తే నొప్పి నియంత్రణలో సహాయపడతాయి. వీటిని వ్యసనంగా చేసుకుని ఎక్కువ మోతాదులో వాడితే లేదా తప్పుగా వాడితే నిద్రమత్తు, మలబద్ధకం, శ్వాస నెమ్మదించడం, క్రమంగా ప్రాణాంకతం కావచ్చు. జనాభా శాతంతో చూస్తే ఒపియాయిడ్ సమస్య మిజోరం, నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, మణిపూర్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ రాష్ట్రాల్లో ఎక్కువగా కనిపిస్తోంది. పదేళ్ల వయసు నుంచి 75 ఏళ్ల వృద్ధుల వరకు దాదాపు 2% మంది హెరాయిన్‌ను అత్యధికంగా వినియోగిస్తున్నారని 2018 నాటి సర్వేలో బయటపడింది. అలాగే పాఠశాల విద్యార్థుల్లో వీటి వినియోగం 2.8 శాతంగా నమోదైంది. హెరాయిన్‌కు బానిసైన యువతలో చదువు, ఉద్యోగం, సామాజిక సంబంధాలపై ప్రతికూల ప్రభావం ఉంటోంది. శారీరక, మానసిక ఆరోగ్యం బాగా దెబ్బతింటోంది. ఒంటరితనం.. లాభసాటి వ్యాపారం డ్రగ్స్ అక్రమ రవాణాలో అగ్రస్థానంలో ఉన్న పంజాబ్‌లో ప్రస్తుతం హెరాయిన్ లభ్యత బాగా తగ్గిపోవడంతో దాని స్థానంలో ఫార్మాస్యూటికల్ డ్రగ్స్ వినియోగం యువతలో పెరిగింది. ఈ ఫార్మాస్యూటికల్ మత్తు పదార్థాలు ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద మొత్తంలో పంజాబ్ లోకి వస్తుండడం వీటిని నివారించడం పోలీస్‌లకు పెద్ద సవాలుగా మారింది. ఈ ఫార్మాడ్రగ్స్‌లో ఎక్కువ భాగం పంజాబ్‌లో తయారు కావడం లేదు. ఇవి హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీల్లో తయారవుతున్నాయి. ఈ రాష్ట్రాలకు సంబంధించిన మత్తుమందుల్లో 11.54 లక్షల ఫార్మాస్యూటికల్ మాత్రలు, కాప్సూల్స్‌ను గత సంవత్సరం నుంచి స్వాధీనం చేసుకున్నారు. పంజాబ్‌లో అందుబాటులో ఉన్న ఈ డ్రగ్స్ లో సుమారు 80% ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్నాయని అంచనా. ఇది గతంలో ఉన్న పరిస్థితికి పూర్తి విరుద్ధం. అప్పట్లో పంజాబ్ లోకి అక్రమంగా వచ్చే డ్రగ్స్‌లో సుమారు 80 శాతం పాకిస్థాన్ సరిహద్దు అవతలి నుంచి అక్రమ రవాణా అయ్యేవి. 2024లో పంజాబ్‌లో పెద్ద మొత్తంలో మాదక ద్రవ్యాలు స్వాధీనం చేసుకున్నారు. 2024 తొలి ఆరు నెలల్లోనే 215 కిలోల హెరాయిన్ స్వాధీనం అయింది. రైతు భరోసాకు డ్రోన్ టెక్నాలజీ ఇప్పుడు కొత్త ధోరణి పంజాబ్‌లో కనిపిస్తోంది. ఫార్మా ఔషధాల దుర్వినియోగం ఎక్కువైంది. ఇప్పుడు ఫార్మాడ్రగ్స్ ఉత్పత్తి అయ్యే రాష్ట్రాలు, వాటిని ఇతర ప్రాంతాలకు తరలించే మార్గం లోని రాష్ట్రాలు కలిసి డ్రగ్స్ తయారీదారులు, పంపిణీదారులు, అలాగే వ్యవస్థీకృతంగా పనిచేస్తున్న డ్రగ్ నెట్‌వర్క్‌లపై సమన్వయంతో చర్యలు తీసుకోవలసిన అవసరం ఏర్పడింది. డ్రగ్స్ తయారీ యూనిట్ల నియంత్రణ, విక్రయం, కొనుగోలు, రవాణా వీటన్నిటినీ పర్యవేక్షించడం, అవి పంజాబ్‌కు అక్రమంగా మళ్లించబడకుండా నిరోధించడం తదితర కార్యకలాపాల నివారణకు పాకిస్థాన్ సరిహద్దు నుంచి డ్రోన్ల ద్వారా మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడానికి బిఎస్ఎఫ్, పోలీస్ దళాలు బహుళ స్థాయి చర్యలు చేపట్టారు. ఈ చర్యల ఫలితంగా పంజాబ్‌లో వీధుల్లోనే విచ్చలవిడిగా లభించే హెరాయిన్‌ను అడ్డుకోగలిగారు. దీంతో పంజాబ్ యువతకు హెరాయిన్ లభ్యంకాక, మత్తు కలిగించే ఫార్మాడ్రగ్స్ వాడటం ప్రారంభమైంది.

# కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి

### -రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తుల శాఖ కమిషనర్ సురేంద్రమోహన్.

**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 23. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.**

మంచిర్యాల జిల్లా:సెప్టెంబర్ 23, 2026: ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు సరిపడా మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తుల శాఖ కమిషనర్ సురేంద్రమోహన్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వ్యవసాయ శాఖ సంచాలకులు గోపి, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు(రెవెన్యూ), జిల్లా వ్యవసాయ అధికారులు, జిల్లా మార్కెటింగ్ అధికారులు, జిల్లా కో-ఆపరేటివ్ అధికారులు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, జిల్లా నోడల్ శాస్త్రవేత్తలకు డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రీ, ప్రభుత్వం గుర్తించిన సన్న రకాల వరి ధాన్యం కొనుగోలు, బోనస్ చెల్లింపు, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ ఉత్పత్తుల శాఖ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక వ్యవసాయ పట్టభద్రుని గాని, డిప్లమా అభ్యర్థిని గాని గుర్తించి వారికి సన్నరకం వరి ధాన్యాలపై అవగాహన, శిక్షణ ఇప్పించి కొనుగోలు కేంద్రాలకు వాలంటీర్ గా నియమించాలని, వారికి నెలవారీగా గౌరవ భృతి చెల్లించి వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించే ముందు అవసరమైన తూకం యంత్రాలు, గన్నీ సంచులు, టార్పాలిన్లు, ఇతర ప్రమాణాలు, తేమ శాతం, కొనుగోలు విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.




మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను తక్కువ ఎత్తులో ఉన్న ప్రాంతాలలో ఏర్పాటు చేయకుండా తగిన ప్రదేశాలను ముందుగానే గుర్తించాలని తెలిపారు. ధాన్యం సేకరణ, రవాణా, నిల్వ ప్రక్రియలలో ఎక్కడా జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించేలా వాహనాల ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో విధులు నిర్వహించే సిబ్బందికి అవసరమైన సూచనలు, శిక్షణ అందించాలని, రైతులకు ధాన్యం నాణ్యత

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు మాట్లాడుతూ జిల్లాలో వానాకాలం 2026-27 సంబంధించి ధాన్యం కొనుగోలుకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

# ఆట








## భారత్ పసిడి బోణీ

ఆసియా క్రీడల్లో భారత్ తొలి స్వర్ణం సాధించింది. మహిళల క్రికెట్‌లో భారత జట్టు పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. మంగళవారం జరిగిన ఫైనల్లో టీమిండియా 147 పరుగుల భారీ తేడాతో శ్రీలంకను చిత్తు చేసి బంగారు పతకాన్ని దక్కించుకుంది. ఆసియా క్రీడల్లో భారత మహిళా క్రికెట్ టీమ్‌కు ఇది రెండో పసిడి పతకం కావడం విశేషం. 2022లో కూడా భారత్ క్రికెట్‌లో స్వర్ణం సాధించిన సంగతి తెలిసిందే. ఇక శ్రీలంకతో జరిగిన ఫైనల్లో హర్మన్‌సేన ఆల్‌రౌండ్‌షోతో అదరగొట్టింది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 216 పరుగులు చేసింది. మరిన్ని కనుగొనండి వార్తల సబ్‌స్క్రిప్షన్ బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ ఇ-పేపర్ యాక్సెస్ ూశ్రీంశీ =ఘ౦ - జూరాల నుంచి సాగునీటి విడుదల ూంజవతీఅంవఎవత్ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన శ్రీలంక 15.4 ఓవర్లలో 69 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్లు అసాధారణ బౌలింగ్‌తో ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే పరిమితం చేయడంలో సఫలమయ్యారు. ఓపెనర్‌గా దిగిన కెప్టెన్ చామరి ఆటపట్టు 5 ఫోర్లతో 29 పరుగులు చేసింది.

## లంకపై భారత్ గెలుపు... స్వర్ణం మనదే

నిషిన్: ఏసియన్ గేమ్స్‌లో భారత జట్టు బంగారు పతకం గెలుచుకుంది. టి20 మహిళా విభాగంలో శ్రీలంకపై భారత జట్టు గెలిచి స్వర్ణం కైవసం చేసుకుంది. లంకపై భారత జట్టు 147 పరుగుల తేడాతో గెలిచి రికార్డు సృష్టించింది. భారత జట్టు తొలత బ్యాటింగ్ చేసి 216 పరుగులు చేసింది. అనంతరం 69 పరుగులకే ఆలౌటై ఘోర ఓటమిని చవిచూసింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ మూడు వికెట్లు, షఫాలీ వర్మ, శ్రీ చరణి, శ్రేయాంక పాటిల్ తలో రెండు వికెట్లు తీసి లంక కోలుకోలేని దెబ్బతీశారు. భారత బ్యాట్స్‌మెన్లు స్మృతి మంధాన (79), షఫాలీ వర్మ(48), రిచా ఘోష్(49) పరుగులు చేశారు. లంక రజతం సరిపెట్టుకుంది. బంగ్లాదేశ్‌పై గెలిచిన పాక్‌కు కాంస్యం దక్కింది.

## రెండు పరుగులతో జపాన్ పై టీమిండియా గెలుపు

కాంటో: ఏషియన్ గేమ్స్‌లో భాగంగా టి20ల్లో జపాన్‌పై భారత జట్టు విజయం సాధించింది.

జపాన్‌పై టీమిండియా రెండు పరుగుల తేడాతో గెలిచింది. వర్షం పడడంతో ఐదు ఓవర్లకు ఆటను కుదించారు. భారత జట్టు ఐదు ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 32 పరుగులు చేసింది. జపాన్ జట్టు ఐదు ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 30 పరుగులు చేసి ఓటమిని చవిచూసింది. వాషింగ్టన్ సుందర్ రెండు ఓవర్లలో 13 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీశాడు. భారత బ్యాట్స్‌మెన్లలో 16 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు.




Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthaminagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.

# విద్యార్థులకు గార్డియన్‌గా నేనుంటా: మంత్రి పొన్నం ప్రభాకర్



స్థానిక శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలతో పాటు విద్యార్థుల హాస్టల్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మికంగా సందర్శించి అక్కడి వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.కళాశాల ప్రాంగణంలో విద్యార్థులతో నేరుగా ముఖాముఖి మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రస్తావించిన ప్రతీ సమస్యను స్వయంగా నోట్ చేసుకున్న మంత్రి, సంబంధిత అధికారులను అక్కడికక్కడే పిలిపించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులకు ఏ కష్టం వచ్చినా నేరుగా తన దృష్టికి తీసుకువచ్చే పూర్తి హక్కు ఉందని, తాను వారికి ఎల్లప్పుడూ ఒక గార్డియన్‌గా అండగా ఉంటానని భరోసా కల్పించారు.హాస్టల్‌లో విద్యార్థులకు నాణ్యమైన, అత్యంత పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని అధికారులను మంత్రి స్పష్టంగా ఆదేశించారు. ఆహార నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రతిరోజూ సిబ్బందిలో ఒకరు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని సూచించారు.భోజనం, ఇతర వసతులపై విద్యార్థుల నుంచి క్రమం తప్పకుండా ఫీడ్‌బ్యాక్ తీసుకునేందుకు విద్యార్థులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తాను హుస్నాబాద్ వచ్చిన ప్రతిసారీ హాస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ సమస్యలను నేరుగా తెలుసుకుంటానని చెప్పారు. ముఖ్యంగా బాయ్స్ హాస్టల్‌లోని బాత్రూంలు, ఇతర మౌలిక సమస్యలను తక్షణమే సరిచేయాలని అధికారులకు స్పష్టం చేశారు. విద్యార్థుల డిపాజిట్ విషయంలో ఎలాంటి సమస్య లేదని ఈ సందర్భంగా స్పష్టతనిచ్చారు.విద్యార్థులకు అవసరమైన మెరుగైన వసతులు, మంచి భోజనం, రవాణా సదుపాయాలు కల్పించడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు కోరిన విధంగా బస్సు, రవాణా ఇబ్బందులను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కళాశాలలో లైబ్రరీ సమస్య పరిష్కారానికి మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి చొరవ చూపాలని కోరారు. సమీపంలోనే క్రీడా మైదానం ఉన్నందున విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలని, వారికి అవసరమైన స్పోర్ట్స్ కిట్లను వెంటనే సమకూరుస్తామని చెప్పారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర సహపాఠ్య పోటీలను నిర్వహించాలని అధ్యాపకులకు దిశానిర్దేశం చేశారు. అలాగే కళాశాలలో ప్రతిభ చూపే టాపర్లకు ల్యాప్‌టాప్‌లు, సైకిళ్లు లేని పేద విద్యార్థులకు సైకిళు అందిస్తామని ప్రకటించారు. కళాశాలలో విద్యార్థులకు క్యాంపస్ సెలెక్షన్స్, ప్లేస్‌మెంట్స్ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాలకు చెందిన విశ్రాంత ప్రొఫెసర్లతో మోటివేషనల్ తరగతులు నిర్వహింపజేస్తామని వెల్లడించారు. యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, డ్రగ్స్ వంటి దురలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని గట్టిగా హెచ్చరించారు. కళాశాలలో శాంతిభద్రతలు, డ్రగ్స్ నిరోధంపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో ఉన్నత చదువుల కోసం పంపించారని, వారి ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు పూర్తి ఏకాగ్రతతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.తన జీవిత ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ.. 1987లో డిగ్రీ కళాశాల ప్రెసిడెంట్‌గా గెలిచి విద్యార్థి సంఘం నాయకుడిగా ప్రజా జీవితంలోకి అడుగుపెట్టానని, అంకితభావంతో శ్రమించడం వల్లే ఈ స్థాయికి చేరుకోగలిగానని మంత్రి వివరించారు. విద్యార్థి దశలోనే సరైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని మార్గదర్శనం చేశారు.హుస్నాబాద్‌లో శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల, హాస్టల్ భవనాలకు ఏడాది కాలంలోనే శంకుస్థాపన పూర్తి చేశామని, నాణ్యమైన విద్య, వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. విద్యార్థులకు మంచి ఆహారం, వసతి, రవాణా కల్పించడం తన బాధ్యత అని, ఉత్తమ బోధన అందించడం అధ్యాపకుల బాధ్యత అని, క్రమశిక్షణతో చదువుకుని ప్రయోజకులు కావడం విద్యార్థుల బాధ్యత అని స్పష్టం చేశారు.

## సింహాచలం జగన్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 23:జగిత్యాల.డెస్క్.

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు సింహాచలం జగన్ కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు.ఈ సందర్భంగా సింహాచలం జగన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. జగన్ పార్టీకి అందించిన సేవలను పుట్ట మధూకర్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. జగన్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఆరుగురు నిందితుల అరెస్ట్

అర్జున్ సమాచారం సెప్టెంబర్ 23 బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి




రూ.50,000 నగదు, రెండు ద్విచక్ర వాహనాలు, 10 కిలోల కాపర్ వైర్, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో తాళం వేసిన ఇళ్లు, దుకాణాలు, వ్యవసాయ భూముల్లోని ట్రాన్స్‌ఫార్మర్లను లక్ష్యంగా చేసుకుని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.50,000 నగదు, రెండు ద్విచక్ర వాహనాలు, 10 కిలోల కాపర్ వైర్, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్న మని ఏసీపీ తెలిపారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ మరియు మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ మరియు తాండూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దేవయ్య పర్యవేక్షణలో తాండూర్ పోలీసులు ప్రత్యేకంగా దర్యాప్తు చేపట్టి తాండూర్, భీమిని, బెల్లంపల్లి, నెన్నెల్, తాళ్లగురిజాల, తిర్యాని, రెబ్బెన పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన దొంగతనాలపై దర్యాప్తు చేపట్టి, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకొని అనంతరం వారిని అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరినట్లు బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్ తెలిపారు.

## పట్టణ పాలనా రంగంలో 'ఏఐఐఎల్ఎస్‌జీ' సేవలు అమోఘం:విజయ రహత్కర్

స్థానిక స్వపరిపాలన, పట్టణ నిర్వహణ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న ప్రతిష్ఠాత్మక 'ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్-గవర్నమెంట్' ఢిల్లీ కేంద్రం వార్షిక స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నేషనల్ కమిషన్ ఫర్ ఉమెన్ – జాతీయ మహిళా కమిషన్) చైర్‌పర్సన్ చైర్‌పర్సన్ విజయ రహత్కర్ సంస్థ నుంచి విజయవంతంగా ఉత్తీర్ణులైన విద్యార్థులకు కాన్వొకేషన్ పట్టాలను ప్రదానం చేయడం జరిగింది. ఈ స్నాతకోత్సవ సభలో సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ రవి రంజన్ గురుతో పాటు ఉన్నతాధికారులు, అధ్యాపక బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. నూతన పట్టభద్రులు పట్టణ పాలన, పౌర సేవల్లో తమ ప్రతిభను కనబరిచి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.1926వ సంవత్సరంలో స్థాపితమైన నేడు విజయవంతంగా తన శతాబ్ది (100వ) సంవత్సరంలోకి ప్రవేశించడం గర్వకారణమని ముఖ్య అతిథి కొనియాడారు. దాదాపు ఒక శతాబ్దపు ఈ సుదీర్ఘ, ఉత్తేజకర ప్రస్థానంలో పట్టణ పరిపాలన, నగర పాలక సంస్థల నిర్వహణ, పౌర సేవల మెరుగుదల మరియు మానవ వనరుల సామర్థ్య పెంపు (కెపాసిటీ బిల్డింగ్) రంగాలలో ఈ సంస్థ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. సమర్థవంతమైన పాలనకు అవసరమైన శిక్షణను అందిస్తూ నగరాల అభివృద్ధికి విశేష దోహదపడుతోందని అభినందించారు.ప్రస్తుతం దేశవ్యాప్తంగా 30 ప్రాంతీయ కేంద్రాల విస్తృత నెట్‌వర్క్‌తో పనిచేస్తున్న ఈ సంస్థ, ఇప్పటివరకు దాదాపు 15 లక్షల మందికి పైగా నిపుణులకు, భాగస్వాములకు వివిధ రంగాల్లో నాణ్యమైన శిక్షణను పూర్తి చేసిందని గుర్తుచేశారు. ఒక సంస్థ వందేళ్లపాటు నిరాటంకంగా విజయవంతంగా సేవలందించడం అనేది కేవలం దాని కాలపరిమితికి మాత్రమే నిదర్శనం కాదని, మారుతున్న కాలానికి అనుగుణంగా తన ప్రాధాన్యతను నిలబెట్టుకుంటూ, ఆధునిక అవసరాలకు తగినట్లుగా తనను తాను నిరంతరం తీర్చిదిద్దుకుంటూ ముందుకు సాగడమే దీని ప్రత్యేకతని వక్తలు ప్రశంసించారు.

## తెలంగాణకు ఊరట: 3 టీఎంసీల నీటి విడుదలకు కర్ణాటక అంగీకారం

తెలంగాణ అవసరాల నిమిత్తం విడతలవారీగా 3 టీఎంసీల నీటిని విడుదల చేసేందుకు కర్ణాటక ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి డీకే శివకుమార్‌తో పాటు ఆ రాష్ట్ర జలవనరుల శాఖ ఉన్నతాధికారులతో పాలమూరు ప్రాంత ప్రజాప్రతినిధులు నిర్వహించిన ఉన్నతస్థాయి భేటీలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.పాలమూరు (ఉమ్మడి మహబూబ్‌నగర్) జిల్లా పరిధిలో నెలకొన్న తాగునీటి ఎద్దడి, స్థానిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే నీటిని విడుదల చేయాలని తెలంగాణ ప్రజాప్రతినిధుల బృందం కర్ణాటక ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అక్కడి జలాశయాల్లోని నీటి నిల్వలు, తాజా పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించిన అనంతరం, మానవతా దృక్పథంతో విడతలవారీగా మొత్తం 3 టీఎంసీల నీటిని తెలంగాణకు తరలించేందుకు కర్ణాటక అధికార యంత్రాంగం హామీ ఇచ్చింది.కర్ణాటక ప్రభుత్వ సానుకూల నిర్ణయంతో పాలమూరు ప్రాంత ప్రజలకు, రైతులకు తాగునీటి సమస్య నుంచి గణనీయమైన ఊరట లభించనుంది. నీటి విడుదల షెడ్యూల్, కాల్వల ద్వారా నీటి తరలింపు విధివిధానాలపై ఇరు రాష్ట్రాల నీటిపారుదల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుంటూ అవసరమైన కార్యాచరణను చేపట్టనున్నారు.

## నిమ్స్ అడిషనల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీభాస్కర్ రిమాండ్..

?నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నోరి లక్ష్మీభాస్కర్ పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసిన అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆయన్ను అరెస్ట్ చేసి నాంపల్లిలోని ప్రత్యేక ఏసీబీ న్యాయస్థానంలో హాజరుపరిచారు.న్యాయమూర్తి ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో అధికారులు చంచల్‌గూడ కేంద్ర కారాగారానికి తరలించారు. నిమ్స్‌లో ఉన్నతాధికారి హోదాను అడ్డం పెట్టుకుని అక్రమార్జనకు పాల్పడ్డారన్న సమాచారంతో రంగంలోకి దిగిన ఏసీబీ, ఎర్రగడ్డలోని కల్పతరు అపార్ట్‌మెంట్‌లో గల ఆయన నివాసంతో పాటు బంధువులు, బినామీలు, సహచరులకు చెందిన మొత్తం ఎనిమిది ప్రాంతాల్లో ఏకకాలంలో విస్తృత తనిఖీలు చేపట్టింది.


## నేటి నుంచే 'దోస్త్' స్పాట్ ప్రవేశాలు: అందుబాటులో 2.50 లక్షల డిగ్రీ సీట్లు




రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం నేటి (గురువారం, ఈ నెల 24) నుంచే 'దోస్త్' (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్, తెలంగాణ) స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ మేరకు ప్రవేశాలను రెండు విడతల్లో నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్, దోస్త్ కన్వీనర్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ కళాశాలల్లో దాదాపు 2.50 లక్షల సీట్లు అందుబాటులో ఉన్నాయని, కళాశాలల వారీగా ఖాళీల వివరాలను బుధవారం అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు.షెడ్యూల్ ప్రకారం, 24, 25 తేదీల్లో నిర్వహించే తొలి విడత స్పాట్ ప్రవేశాలలో భాగంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్ కళాశాలల్లోని రెగ్యులర్ కోర్సుల్లో సీట్లను భర్తీ చేయనున్నారు. అనంతరం ఈ నెల 28, 29 తేదీల్లో జరిగే రెండో విడత స్పాట్ అడ్మిషన్లలో అన్ని రకాల కళాశాలల్లో రెగ్యులర్ తో పాటు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులలో మిగిలిన సీట్లను కేటాయిస్తారు. ఈ ప్రవేశాల్లో తెలంగాణ విద్యార్థులతో పాటు ఇతర రాష్ట్రాల విద్యార్థులు కూడా పాల్గొనవచ్చని, అయితే ఒకే సీటుకు పోటీ ఎదురైతే స్థానిక విద్యార్థులకే మొదటి ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. స్పాట్ అడ్మిషన్ల ద్వారా ప్రవేశం పొందే విద్యార్థులకు ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదని కన్వీనర్ తేల్చిచెప్పారు.మరోవైపు, మారుతున్న కాలానికి అనుగుణంగా డిగ్రీ విద్యలో ఉపాధి నైపుణ్యాలకు పెద్దపీట వేస్తున్నట్లు ఉన్నత విద్యామండలి పేర్కొంది.చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ (సీబీసీఎస్), సెమిస్టర్ విధానాలతో పాటు విద్యార్థులు నచ్చిన సబ్జెక్టులను ఎంచుకునే బకెట్ పాలసీని అమలు చేస్తున్నారు. చదువుతో పాటే పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తూ స్టైపెండ్ పొందేందుకు వీలుగా ఇప్పటికే పలు కళాశాలల్లో 'అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్' (ఏఈడీపీ) కోర్సులు నడుస్తున్నాయి.బీటెక్ తరహాలోనే డిగ్రీలోనూ నాలుగేళ్ల ఆనర్స్ కోర్సులకు ప్రాధాన్యం పెరుగుతోంది. గతంలో పీజీ కోర్సులకే పరిమితమైన యూనివర్సిటీ క్యాంపస్‌లు సైతం ఇప్పుడు డిగ్రీ కోర్సులను ప్రవేశపెడుతున్నాయి. ఇందుకు నిదర్శనంగా జేఎన్‌టీయూహెచ్ క్యాంపస్‌లో బీసీఏ కోర్సు అందుబాటులోకి వచ్చింది. అలాగే ప్రతి సెమిస్టర్‌లో ఒక టెక్నాలజీ పేపర్‌ను ప్రవేశపెట్టడంతో పాటు, మూడేళ్ల బీఎస్సీలో ఇంటర్న్‌షిప్ క్రెడిట్లను నాలుగు నుంచి ఐదుకు పెంచారు. నాలుగేళ్ల బీఎస్సీ కోర్సులో బయోమెడికల్ విభాగాన్ని సైతం తీసుకువచ్చి డిగ్రీ విద్యను ఉద్యోగావకాశాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నారు.

# భూమిపై బడాబాబుల పంజా

భూమి కోసం, భుక్తి కోసం సాగిన చారిత్రక తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మొదలుకొని నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఉద్యమించి సాధించుకున్న స్వరాష్ట్రం వరకు ప్రతి ప్రజా పోరాటానికి కేంద్ర బిందువు భూమే. అయితే దశాబ్దాల ఉద్యమాలు, వేలాది మంది త్యాగాల అనంతరం కూడా తెలంగాణ గడ్డపై భూమి కొద్దిమంది సంపన్నులు, రాజకీయ పెత్తందార్ల గుప్పిట్లోనే కేంద్రీకృతమై ఉండటం ప్రజాస్వామిక సమాజానికి తీవ్రమైన సవాలు. ఇటీవలి సామాజిక సర్వే గణాంకాలు రాష్ట్రంలో నెలకొన్న భూ అసమానతలకు నిలువుటద్దం పడుతున్నాయి. తెలంగాణ జనాభాలో ఏకంగా 64.4 శాతం మందికి తలదాచుకునేందుకు ఒక్క గుంట భూమి కూడా లేకపోవడం, కేవలం 35.6 శాతం మంది చేతుల్లోనే మొత్తం భూమి పోగుపడి ఉండటం ఆర్థిక అసమానతల తీవ్రతను స్పష్టం చేస్తోంది. నిరుపేదలు ఒక చిన్న నివాస స్థలం కోసం ఏళ్ల తరబడి ప్రభుత్వం వైపు ఆశగా చూస్తుంటే, బడాబాబులు అధికార పలుకుబడితో వందల ఎకరాలను వెనకేసుకుంటున్నారు.ఈ భూ కేంద్రీకరణ వెనుక సామాజిక అసమానతలు మరింత ప్రమాదకర స్థాయిలో ఉన్నాయి. సమాజంలో అత్యధిక సంఖ్యలో ఉన్న బహుజన వర్గాలు భూమికి పూర్తిగా దూరమవుతున్నాయి. ముఖ్యంగా దళితుల్లో ఏకంగా 68 శాతం కుటుంబాలకు కనీసం సెంటు భూమి కూడా లేని దయనీయ స్థితి నెలకొంది. అరకొర భూమి ఉన్న మిగిలిన వారి వద్ద కూడా సాగుకు యోగ్యం కాని రాతి నేలలే ఉండగా, గిరిజనుల వద్ద ఉన్న భూములు అటవీ సరిహద్దులకే పరిమితమయ్యాయి. దీనికి భిన్నంగా పది నుంచి ఇరవై ఎకరాలకు పైబడిన భారీ కమతాల్లో సింహభాగం సంపన్న వర్గాల గుప్పిట్లోనే ఉన్నాయి. ఇది సమాజంలో నిరుపేదలను శాశ్వతంగా వ్యవసాయ కూలీలుగానే మిగిల్చేలా చేస్తూ, పాత భూస్వామ్య ఆధిపత్యాన్ని ఆధునిక రూపంలో పునరావృతం చేస్తోంది.ఈ దోపిడీని నిరోధించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో తీసుకొచ్చిన 1973 భూ గరిష్ట పరిమితి చట్టం (ల్యాండ్ సీలింగ్ యాక్ట్) నిర్దేశించిన శాస్త్రీయ నిబంధనలను పాలకులు, రెవెన్యూ యంత్రాంగం పూర్తిగా తుంగలో తొక్కాయి. ఈ చట్టం ప్రకారం భార్య, భర్త, ముగ్గురు మైనర్ పిల్లలతో కూడిన ఐదుగురు సభ్యుల యూనిట్‌ను ఒకే కుటుంబంగా పరిగణించాలి. ప్రభుత్వ నీటి వసతితో ఏడాదికి రెండు పంటలు పండే అత్యుత్తమ మాగాణి అయితే గరిష్టంగా 10 నుంచి 12 ఎకరాలు, ఒకే పంట పండే సాధారణ మాగాణి లేదా చెరువుల ఆధారిత భూములైతే 12 నుంచి 27 ఎకరాలు, నిస్సారమైన వర్షాధార మెట్ట భూములైతే నేల రకాన్ని బట్టి 35 నుంచి గరిష్టంగా 54 ఎకరాల వరకే పరిమితి ఉంటుంది. కుటుంబంలో అదనపు సభ్యులున్నా ఏ పరిస్థితుల్లోనూ ప్రాథమిక పరిమితికి రెట్టింపు (డబుల్ సీలింగ్) మించరాదని చట్టం స్పష్టమైన గీత గీసింది.అయితే క్షేత్రస్థాయిలో కుటుంబ యూనిట్ అనే ప్రాథమిక సూత్రాన్నే బేఖాతరు చేస్తూ వ్యవస్థను మోసం చేస్తున్నారు. గతంలో మాన్యువల్ రికార్డుల గందరగోళాన్ని ఆసరాగా చేసుకున్న బడాబాబులు, నేడు ధరణి, భూభారతి వంటి డిజిటల్ వ్యవస్థలు వచ్చినా అదే అక్రమాలకు పాల్పడుతున్నారు. కుటుంబం యూనిట్‌గా కాకుండా వ్యక్తిగత పట్టాదారుల ఆధారంగానే రిజిస్ట్రేషన్లు చేస్తుండటంతో భార్య, మైనర్ పిల్లలు, బినామీల పేర్లతో వేర్వేరు గ్రామాలు, మండలాల్లో పదుల సంఖ్యలో పట్టాలు సృష్టించి వేలాది ఎకరాలను దర్జాగా కూడబెట్టుకుంటున్నారు. రెండు పంటలు పండే మాగాణి భూములను సైతం కాగితాలపై మెట్ట భూములుగా రికార్డుల్లో మార్పించి చట్టానికి తూట్లు పొడుస్తున్నారు.రాజకీయ అధికారాన్ని అడ్డం పెట్టుకుని కేవలం పది, పదిహేనేళ్ల స్వల్ప వ్యవధిలోనే కొందరు నాయకులు, వారి కుటుంబ సభ్యులు వేలాది కోట్ల విలువైన వందల ఎకరాల భూములు, విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లను ఏ విధంగా సమకూర్చుకోగలిగారన్నది నేడు సమాజం ముందున్న మౌలిక ప్రశ్న. తరతరాలుగా శ్రమించిన రైతుకు గుంట భూమి దక్కని చోట, నిన్న మొన్నటి వరకు సాధారణ స్థాయిలో ఉన్న రాజకీయ కుటుంబాలకు ఇంతటి అపరిమిత సంపద ఎలా వచ్చిందో నిగ్గుతేల్చాల్సిన ప్రాథమిక బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఇది వంశపారంపర్యంగా తాతల నుంచి వచ్చిన ఆస్తియా లేక ప్రజాధనాన్ని, అధికారాన్ని అడ్డం పెట్టుకుని పోగేసుకున్న అక్రమ సంపదా అన్న నిజాన్ని పారదర్శకంగా ప్రజల ముందుంచాలి.ఆధునిక సాంకేతికత అందుబాటులో




ఉన్న ఈ యుగంలో ఇలాంటి అక్రమాలను గుర్తించడం ప్రభుత్వానికి ఏమాత్రం కష్టం కాదు. ప్రజా పంపిణీ వ్యవస్థలోని కుటుంబ ఆధారిత రేషన్ కార్డులు, ఆధార్ సమాచారాన్ని భూ రికార్డులతో సమగ్రంగా మ్యాపింగ్ చేస్తే, ఏ కుటుంబం పేరిట పరిమితికి మించి ఎన్ని భూములున్నాయో నిమిషాల్లో బహిర్గతమవుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, శాటిలైట్ ఇమేజింగ్ వంటి అధునాతన సాధనాలను వినియోగించి సమగ్ర ఫోరెన్సిక్ ల్యాండ్ ఆడిట్ నిర్వహించాలి. చట్టాన్ని ఉల్లంఘించి నిబంధనలకు విరుద్ధంగా పోగేసుకున్న మిగులు భూములను ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకుని, భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేసినప్పుడే దశాబ్దాల ల్యాండ్ సీలింగ్ చట్టానికి చట్టబద్ధత, ఉద్యమాల నేలకు సామాజిక న్యాయం చేకూరుతాయి.

PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA



# ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్‌లో 'ది ప్యారడైజ్' చూడాలనుకుంటున్న నాని..

నేచురల్ స్టార్ నాని నటించిన 'ది ప్యారడైజ్' సినిమా విడుదలకు సిద్ధమైంది. సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రానికి ఒక రోజు ముందుగానే, సెప్టెంబర్ 23 రాత్రి ప్రీమియర్ షోలు నిర్వహించనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో భారీ సంఖ్యలో ప్రీమియర్ షోలకు ఏర్పాట్లు జరుగుతున్న నేపథ్యంలో.. నాని చేసిన ఓ ప్రత్యేక విజ్ఞప్తి ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తన కొత్త సినిమాను అభిమానులతో కలిసి హైదరాబాద్‌లోని ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్‌లో చూడాలని ఉందని నాని వెల్లడించారు. ఇందుకు అనుమతి ఇవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పోలీసు శాఖ అధికారులను ఆయన సోషల్ మీడియా వేదికగా కోరారు.కొత్త సినిమాలు చూడండిసినిమాను ప్రేమించే వ్యక్తిగా, చిన్నప్పటి నుంచి ప్రేక్షకుడిగా సినిమాలను ఆస్వాదించిన తనకు.. థియేటర్‌లో ప్రేక్షకులతో కలిసి సినిమా చూడటం ఎంతో ప్రత్యేకమైన అనుభూతి అని నాని తన పోస్టులో పేర్కొన్నారు. హైదరాబాద్‌లో సినిమా అభిమానులకు ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్‌కు ప్రత్యేకమైన గుర్తింపు ఉందని ఆయన అన్నారు. అందుకే సెప్టెంబర్ 23న అక్కడి ఓ థియేటర్‌లో 'ది ప్యారడైజ్' ప్రీమియర్ షోను సాధారణ ప్రేక్షకులతో కలిసి చూడాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. సినిమా కోసం పనిచేసిన ప్రతి ఒక్కరూ ఎవరి కోసం ఈ చిత్రాన్ని రూపొందించారో.. అదే ప్రేక్షకులతో కలిసి సినిమా చూడటం తనకు ఎంతో సంతృప్తినిస్తుందని నాని పేర్కొన్నారు





# పెళ్లి వరకు వెళ్లి వెనక్కి వచ్చా.. వివాహం చేసుకోకుండానే తల్లిని అవుతా : శృతి హాసన్

నటి శృతి హాసన్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలపై మరోసారి ఓపెన్‌గా మాట్లాడింది. నటి సోహా అలీ ఖాన్ నిర్వహిస్తున్న 'ఆల్ అబౌట్ హర్' పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న శృతి హాసన్.. పెళ్లి, జీవిత భాగస్వామి, మాతృత్వం, తన ఆరోగ్య సమస్యల గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించింది. ముఖ్యంగా పెళ్లి విషయంలో తన ఆలోచనలను స్పష్టంగా చెప్పడంతో ఆమె వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. తన జీవితంలో ఒకసారి పెళ్లి వరకు వెళ్లానని, అయితే చివరికి ఆ నిర్ణయం నుంచి వెనక్కి వచ్చానని శృతి హాసన్ వెల్లడించింది. జీవితంలో ఒక భాగస్వామి ఉండటం తనకు ఇష్టమే కానీ.. పెళ్లి అనే వ్యవస్థలో తప్పనిసరిగా ఇమిడిపోవాల్సిన అవసరం తనకు లేదని చెప్పింది.సంప్రదాయాలపై తనకు గౌరవం ఉన్నప్పటికీ.. పెళ్లి పేరుతో భారీగా ఖర్చు చేయడం, చట్టపరమైన ప్రక్రియలోకి వెళ్లడం తనకు పెద్దగా నచ్చదని పేర్కొంది. ఆ మొత్తాన్ని ఇతర మంచి పనులకు, ముఖ్యంగా అవసరమైన వారికి సహాయం చేయడానికి ఉపయోగిస్తే మరింత ప్రయోజనకరంగా ఉంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. పెళ్లి అనేది కేవలం ఒక కాగితంపై సంతకం చేయడం కాదని.. ఇద్దరు వ్యక్తులు ప్రతిరోజూ ఒకరినొకరు ప్రేమించుకుంటూ, అర్థం చేసుకుంటూ కలిసి ఉండటమే ముఖ్యమని శృతి హాసన్ చెప్పింది. ఇదే సందర్భంగా తన ఆరోగ్య పరిస్థితి గురించి కూడా శృతి హాసన్ మాట్లాడింది. తనకు చిన్న వయసులోనే పీసీఓఎస్ (పాలీసిస్టిక్ ఓవరీ సింద్రోమ్)కు సంబంధించిన సమస్యలు ఉన్నాయో లేదో తెలియని పరిస్థితి ఎదురైందని చెప్పింది. భవిష్యత్తులో పిల్లలను కనడం కష్టమవుతుందని వైద్యులు చెప్పిన సందర్భం కూడా ఉందని వెల్లడించింది.

# ఓ వారం ఆలస్యంగా ఆదర్శకుటుంబం

అగ్ర కథానాయకుడు వెంకటేశ్ హీరోగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో 'ఆదర్శకుటుంబం --శాఖ 47'.. అనే ప్రకటన విడుదలైన నాటినుంచీ సినిమాపై ఆడియన్స్‌లో పాజిటివ్ బజ్ మొదలైంది. అత్యంత వినోదాత్మకంగా త్రివిక్రమ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ(చినబాబు) నిర్మిస్తున్నారు. ముందు ఈ సినిమాను అక్టోబర్ 2న విడుదల చేయాలనుకున్నారు. అయితే.. కొన్ని సాంకేతిక కారణాల దృష్ట్యా ఈ చిత్రాన్ని ఓ వారం ఆలస్యంగా, అనగా.. అక్టోబర్ 9న విడుదల చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు.ఈ విషయాన్ని తెలియజేస్తూ మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ప్రేక్షకులకు సంపూర్ణమైన వినోదానుభూతిని అందించాలనే ఉద్దేశంతోనే సినిమా రిలీజ్‌ను వారం రోజులు వాయిదా వేశామని, వినోదం, కుటుంబ భావోద్వేగాల సమ్మేళనమే ఈ సినిమా అని చిత్రబృందం పేర్కొన్నది. మధ్యతరగతి వ్యక్తిగా వెంకటేశ్ నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీనిధిశెట్టి కథానాయిక. నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావురమేశ్, సత్య, బ్రహ్మాజీ, వెన్నెల కిశోర్ కీలకపాత్రధారులు



# 72వ జాతీయ అవార్డ్స్ హైలైట్స్.. తెలుగు వారికి గుర్తింపు

72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రదానోత్సవం గుజరాత్‌లోని ఏక్తానగర్‌లో ఘనంగా జరిగింది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విజేతలకు పురస్కారాలను అందజేశారు.భాషా కోర్సులు నేర్చుకోండిప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని కన్నడ ప్రఖ్యాత నటుడు అనంతనాగ్ అందుకోగా.. 'భ్రమయుగం' చిత్రానికి గాను మలయాళ అగ్ర నటుడు మమ్ముట్టి, 'చందు చాంపియన్' చిత్రానికి కార్తీక్ ఆర్యన్ జాతీయ ఉత్తమ నటులుగా పురస్కారాలను స్వీకరించారు.ప్రభాస్, అమితాబ్‌బచ్చన్ ప్రధాన పాత్రధారులుగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ నిర్మించిన 'కల్కి 2898ఏడీ' చిత్రం జాతీయ ఉత్తమ జనరంజక చిత్రంగా ఎంపికైన విషయం తెలిసిందే. ఆ చిత్ర నిర్మాత సి.అశ్వనీదత్ పురస్కారాన్ని అందుకున్నారు. ఇక 'కమిటీ కుర్రోళ్లు' చిత్రం గెలుచుకున్న జాతీయ ఉత్తమ తెలుగు సినిమా పురస్కారాన్ని చిత్ర నిర్మాత నిహారిక కొణిదెల స్వీకరించారు.

# సినిమాలకు బ్రేక్, కొత్త అవతారంలో సమంత..

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రస్తుతం తన కెరీర్‌లో కొత్త అడుగులు వేస్తోంది. సినిమాలు, వెబ్ సిరీస్‌లతో ప్రేక్షకులను అలరిస్తున్న ఆమె.. ఇప్పుడు టెలివిజన్ రంగంలోకి మళ్లీ అడుగుపెట్టేందుకు సిద్ధమైంది. 'సెలబ్రిటీ మాస్టర్ చెఫ్ తమిళ్'లో సమంత భాగం కానుండగా, ఈ కార్యక్రమానికి సంబంధించిన చిత్రీకరణ ఇప్పటికే ప్రారంభమైనట్లు తెలుస్తోంది. షో షూటింగ్ కోసమే సమంత చెన్నైకి వెళ్లినట్లు సమాచారం. అయితే ఈ కార్యక్రమంలో సమంత వ్యాఖ్యాతగా వ్యవహరిస్తుందా? లేక న్యాయనిర్ణేతగా కనిపిస్తుందా? అనే విషయాన్ని మాత్రం నిర్వాహకులు ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. దీంతో ఆమె పాత్రపై ఆసక్తి నెలకొంది.









## శ్రీ సిద్ధి వినాయక లడ్డూ వేలంలో రూ.20,116

### అత్యధిక ధరకు లడ్డూను దక్కించుకున్న గడియారం అనూహ్య--అనురాగ్ దంపతులు



**మంచిర్యాల,నస్పూర్: అర్జున్ సమాచారం ప్రతినిధి సెప్టెంబర్ 23.**

టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో నస్పూర్‌లో నిర్వహించిన శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి లడ్డూ వేలం పాటలో గడియారం అనూహ్య--అనురాగ్ దంపతులు రూ.20,116కు లడ్డూను దక్కించుకున్నారు.టీఎన్జీవోస్ మంచిర్యాల జిల్లా, హౌసింగ్ సొసైటీ అధ్యక్షురాలు గడియారం పల్లవి శ్రీహరి దంపతుల కుమార్తె, అల్లుడు అయిన గడియారం అనూహ్య--అనురాగ్ దంపతులు వేలం పాటలో పాల్గొని అత్యధికంగా రూ.20,116 పాట పాడి శ్రీ సిద్ధి వినాయక స్వామివారి లడ్డూను దక్కించుకున్నారు.ఈ సందర్భంగా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కార్యవర్గ సభ్యులు గడియారం పల్లవి శ్రీహరి దంపతులను, వారి కుటుంబ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ సిద్ధి వినాయక స్వామివారి ఆశీస్సులు వారి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ ఉత్సవ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు గుండేటి యోగేశ్వర్, కార్యదర్శి కస్తూరి నాగేశ్వర్, హౌసింగ్ సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్, ఉపాధ్యక్షుడు సైండ్ల మొండయ్య, నాయకులు పుప్పాల హనుమంతరావు, పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు, బొడ్డు శ్రావణ్ కుమార్, భూముల రామ్మోహన్, సతీష్ కుమార్, తిరుపతి రెడ్డి, సునీత, టి. తిరుపతి, జె. రాంకుమార్, ప్రసాద్, ఉషన్నతో పాటు టీఎన్జీవో కాలనీ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరిపల్లె గణేశ్ మండపానికి రూ.20 వేల విరాళం



**అర్జున్ సమాచారం/ సెప్టెంబర్ 23.ముత్తారం,రిపోర్టర్.**

ముత్తారం మండల కేంద్రంలోని కుమ్మరిపల్లె యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన గణేశ్ మండపానికి మాజీ జెడ్పీటీసీ నాగినేని జగన్‌మోహన్‌రావు రూ.10,000, ముత్తారం మాజీ సర్పంచ్ తాటిపాముల వకుళారాణి--శంకర్ దంపతులు రూ.10,000 చొప్పున మొత్తం రూ.20,000 ఆర్థిక సహాయం అందజేశారు. గణేశ్ మండపం వద్ద డీజే బాక్స్‌ల కొనుగోలు కోసం ఈ నగదును అందించారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ గణేశ్ ఉత్సవాల నిర్వహణకు ఆర్థిక సహాయం అందించిన మాజీ జెడ్పీటీసీ నాగినేని జగన్‌మోహన్‌రావు, మాజీ సర్పంచ్ తాటిపాముల వకుళారాణి--శంకర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు అండగా నిలిచి ఉత్సవాల నిర్వహణకు సహకరించడం సంతోషంగా ఉందన్నారు. అందరి సహకారంతో గణేశ్ ఉత్సవాలను ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండల వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షుడు కుక్కల చంద్రమౌళి, పలువురు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## రిమ్స్ ఆసుపత్రిని సందర్శించిన బీఆర్ఎస్ నేతల బృందం.

### మృతి చెందిన చిన్నారుల ప్రతి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరపున రూ.లక్ష ఆర్థిక సహాయం

**జన్నారం ప్రతినిధి: అర్జున్ సమాచారం డెస్క్ సెప్టెంబర్ 23:**

సోమవారం రాత్రి ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోని చిన్నారుల వార్డులో జరిగిన అగ్ని ప్రమాద ఘటన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేతల బృందం బుధవారం రిమ్స్ ఆసుపత్రిని సందర్శించింది.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, తుల ఉమలతో కూడిన మహిళా బృందం, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ మంత్రి జోగు రామన్న, బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ గారితో కలిసి రిమ్స్ ఆసుపత్రిని సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత చిన్నారులు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అందుతున్న వైద్య సేవలు, చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.అగ్ని ప్రమాద ఘటనకు సంబంధించిన పరిస్థితులను పరిశీలించిన బీఆర్ఎస్ నేతలు, బాధిత కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ఘటనలో మృతి చెందిన చిన్నారుల ప్రతి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరపున రూ.లక్ష ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు.



ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ.. “రిమ్స్ ఆసుపత్రిలో జరిగిన అగ్ని ప్రమాద ఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసింది. చిన్నారులను కోల్పోయిన కుటుంబాల బాధ వర్ణనాతీతం. బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు తగిన ఆర్థిక సహాయం ప్రకటించాలి. చికిత్స పొందుతున్న చిన్నారులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, బాధిత కుటుంబాలకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు.

# ఆయుర్వేదంతో ఆరోగ్యకరమైన భవిష్యత్తు.

## -జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ ఆయుర్వేద దినోత్సవం.

**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 23. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.**



మంచిర్యాల:జిల్లా కేంద్రం, సెప్టెంబర్ 23:జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జిల్లాలో 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవ కార్యక్రమాన్ని అదనపు జిల్లా కలెక్టర్ శ్రీ చంద్రయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, ఆసుపత్రి వైద్య పర్యవేక్షణాధికారి డాక్టర్ శ్రీధర్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 12 ఆయుర్వేద ఆసుపత్రుల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ‘ఆరోగ్యకరమైన భవిష్యత్తు ఆయుర్వేదంతో’ అనే నినాదంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మారుతున్న జీవనశైలి కారణంగా వచ్చే రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, జీర్ణాశయ సంబంధిత వ్యాధుల నియంత్రణలో ఆయుర్వేదం ఉపయోగపడుతుందని తెలిపారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, క్రమబద్ధమైన జీవన విధానం, వ్యాయామం, యోగా, ధ్యానం వంటి వాటిని జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. ఆయుర్వేద మందులను వైద్యుల సలహా మేరకు వినియోగించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా సమాచార అధికారి బుక్క వెంకటేశ్వర్, జిల్లా ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ నీరజ, జిల్లా కార్యక్రమ అధికారి రవీందర్ రాథోడ్, వైద్యులు సంజయ్, శ్రీదేవి, శృతి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. సికిల్ సెల్ రక్తహీనత పరీక్షల కోసం వచ్చిన ప్రజలకు, వారి తల్లిదండ్రులకు ఆయుర్వేద వైద్య విధానంపై అవగాహన కల్పించారు.

## రీజినల్ స్పోర్ట్స్ స్కూల్‌లో డీఎల్ఎస్ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఆకస్మిక తనిఖీ

**కరీంనగర్:అర్జున్ సమాచారం ప్రతినిధి సెప్టెంబర్ 23.**



విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం, తగిన వైద్య సేవలు అందుతున్నాయా లేదా అనే అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్ బుధవారం కరీంనగర్ లోని రీజినల్ స్పోర్ట్స్ స్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటశాల, స్టోర్ రూమ్, పడక గదులు, మరుగుదొడ్లు, భోజన ఏర్పాట్లు, విద్యార్థులకు అందిస్తున్న మెనూ, ఆహార పదార్థాల నాణ్యత, వైద్య సేవలు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు. వంటశాల పరిస్థితిపై సీనియర్ సివిల్ జడ్జి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు వడ్డించే ఆహారం తయారు చేసే ప్రదేశం పరిశుభ్రంగా, ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉండాల్సి ఉండగా, అక్కడ కనిపించిన అసౌకర్యకర పరిస్థితులపై ఆయన సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థుల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న ఆహార విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. అలాగే స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. నాణ్యత లేని కూరగాయలు, ఆహార పదార్థాలను విద్యార్థులకు అందించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ,సరఫరా,నిల్వ, వంట, వడ్డింపు ప్రక్రియలను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు.మరుగుదొడ్ల పరిశుభ్రతపై కూడా ఆయన తీవ్రంగా స్పందించారు. విద్యార్థులు రోజువారీగా వినియోగించే మరుగుదొడ్లు, స్నానపు గదులు పరిశుభ్రంగా లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందుతున్న భోజన మెనూ, ఆహారం నాణ్యత, పరిమాణం, సమయపాలన, తాగునీటి సౌకర్యం, వసతి గదుల పరిస్థితి, పడకల సౌకర్యం, వైద్య సేవలు తదితర అంశాలపై కూడా ఆయన వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి, వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు న్యాయవాదులు ఏ.కిరణ్ కుమార్, పెరుక రంగయ్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎలుగు తన్మయి, ప్యానెల్ న్యాయవాది నజీమా సుల్తానా పాల్గొన్నారు.

## గోదావరి నదిలో గణేష్ నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు

**జైపూర్ ఎస్సై భూమేష్, ఎంపీడీవో శ్రీపతి బాపు**

**భక్తులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాం**

**అర్జున్ సమాచారం చెన్నూరు నియోజకవర్గం ప్రతినిధి**

జైపూర్, సెప్టెంబర్ 23: గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గోదావరి నదిలో నిర్వహించనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జైపూర్ ఎస్సై భూమేష్, ఎంపీడీవో శ్రీపతి బాపు తెలిపారు. నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు, గణేష్ మండపాల నిర్వాహకులు తరలివచ్చే అవకాశం ఉండటంతో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వారు వెల్లడించారు.

**భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు**

గోదావరి నది వద్ద నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. నిమజ్జన ప్రదేశంలో భద్రత, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, రహదారి సౌకర్యాలు, వాహనాల రాకపోకలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు.



నిమజ్జన సమయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీస్ సిబ్బందిని అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు ఎస్సై భూమేష్ తెలిపారు. గోదావరి నది వద్ద నిమజ్జనానికి వచ్చే భక్తులు జాగ్రత్తలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

**అన్ని సౌకర్యాలు పూర్తి**

నిమజ్జన ప్రదేశంలో భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేశామని ఎంపీడీవో శ్రీపతి బాపు తెలిపారు. పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టామని, నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తారని పేర్కొన్నారు.

**ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరిగేలా చర్యలు**

గణేష్ నిమజ్జన కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఎస్సై భూమేష్, ఎంపీడీవో శ్రీపతి బాపు తెలిపారు

“భక్తుల భద్రత, సౌకర్యాలే ప్రధాన లక్ష్యం. గోదావరి నదిలో గణేష్ నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశాం. భక్తులు, గణేష్ మండపాల నిర్వాహకులు అధికారుల సూచనలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి” అని వారు కోరారు.

# రిమ్స్‌లో చిన్నారుల మరణాలు ప్రభుత్వ హత్యలే.. టీఆర్ఎస్ చీఫ్ కవిత

**అదిలాబాద్, సెప్టెంబర్ 23 అర్జున్ సమాచారం ప్రతినిధి.**

ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో ఏసీ పేలుడు ఘటనలో ఐదుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. బాధితులను తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత బుధవారం పరామర్శించారు. రిమ్స్ హాస్పిటల్‌లో అగ్ని ప్రమాదం జరిగిన ఎస్ఎన్‌సీయూను ఆమె పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రిమ్స్‌లో చిన్నారుల మరణాలు ప్రభుత్వ హత్యలే అని విమర్శలు చేశారు. దత్తత తీసుకున్న జిల్లాలో చిన్నారులు చనిపోతే ముఖ్యమంత్రికి వచ్చే తీరిక లేదా? అని ప్రశ్నించారు. ఫుట్‌బాల్ ఆడేందుకు, విదేశాల్లో తిరిగేందుకు మాత్రం సమయం ఉంటుందా? అని ఎద్దేవా చేశారు. హెల్త్ మినిస్టర్ ఎక్స్‌కర్షన్‌కు వచ్చినట్లు వచ్చి బాధ్యత లేకుండా వ్యవహరించారని మండిపడ్డారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని కవిత డిమాండ్ చేశారు. నెల రోజుల్లో హాస్పిటల్ పెండింగ్ బిల్లు చెల్లించాలని, ఆదివాసీ ప్రాంతాలకు రోడ్లు వేయాలన్నారు. లేదంటే ఏజెన్సీల్లోని ఆదివాసీలతో కలిసి ఆదిలాబాద్‌ను ఘెరావ్ చేస్తామన్నారు. “ఆదిలాబాద్ రిమ్స్‌లో హృదయవిదాకరమైన సంఘటన జరిగింది. రోజులు కూడా నిండకముందే ఐదుగురు పసివాళ్లకు నిండు నూరేళ్లు నిండాయి. ఇది ప్రమాదవశాత్తు జరిగిన సంఘటననో, ప్రకృతి ప్రకోపం కారణంగానో జరగలేదు. కేవలం ఈ కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం కారణంగా జరిగిన సంఘటనే. ఇదే మొదటి సంఘటన కాదు. ఈ హాస్పిటల్‌లో గతేడాది 204 మంది, అంతకుముందు ఏడాది 174 మంది చిన్నారులు చనిపోయారు. ఇలాంటి పరిస్థితి ఉన్నప్పుడు ఇక్కడ పరిస్థితులపై ప్రభుత్వం బేరీజు వేసుకోని చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల నుంచి హాస్పిటల్‌కు వచ్చేందుకు సరైన రోడ్లు లేవు. ఏ రోజు పేపర్ చూసిన గర్భిణీ మృతి, చిన్నారులు మృతి అనే వార్తలే ఉంటున్నాయి. ఈ పరిస్థితి గురించి వార్తలు రాసి, కథనాలు ప్రచురించి మీడియా వాళ్లే విసిగిపోయారు”- కవిత 150 మంది డాక్టర్లు ఉండాల్సిన ఆసుపత్రిలో సగం మంది కూడా లేరని కవిత ఆరోపించారు. నర్సులు సగం మందే ఉన్నారని, శానిటేషన్ సిబ్బంది 20 శాతం మాత్రమే ఉన్నారన్నారు. సిబ్బందితో నడ్డి విరిగేలా పనిచేయిస్తూ వాళ్లను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. 150 ఏసీలు ఉంటే ఒక్క మెకానిక్ లేడని, ముగ్గురు ఎలక్ట్రీషియన్స్ మాత్రమే ఉన్నారన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద 500 కోట్ల రూపాయల బకాయిలు రావాల్సి ఉందన్నారు. ఈ సంఘటనకు హాస్పిటల్ సిబ్బంది గానీ పేషెంట్లది గానీ తప్పు కాదన్నారు. ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకున్నానని ముఖ్యమంత్రి చెప్పారని, దత్తత తీసుకున్న జిల్లా పరిస్థితి ఇలా ఉంటుందా? ఐదు మంది పిల్లలు చనిపోతే వచ్చి చూసేందుకు తీరక లేదా? అని ప్రశ్నించారు. ‘మైనార్టీ, ఆదివాసీ పిల్లలు చనిపోతే చూసే టైమ్ కూడా ఈ ముఖ్యమంత్రికి లేదా? హెల్త్ మినిస్టర్ వచ్చి ఇక్కడ కనీసం గంటన్నర కూడా లేరు. ఆయన వచ్చి కలెక్టర్‌తో సమీక్ష నిర్వహించలేదు. ఎక్స్‌కర్షన్‌కు వచ్చినట్లు వచ్చివెళ్లారు. పేదలైన బాధిత కుటుంబాలకు కనీసం పైసా సాయం చేయలేదు. ప్రభుత్వం చేసిన తప్పులకు పరిహారం కాదు ఫైన్ కట్టాలి. ప్రతి కుటుంబానికి రూ. 50 లక్షలు ఇవ్వాలి. ప్రభుత్వం చేసిన తప్పునకు కచ్చితంగా మూల్యం చెల్లించుకోవాల్సిందే. జనం బాటలో భాగంగా ఈ ప్రాంతానికి వచ్చినప్పుడే ఇక్కడి పరిస్థితులను ప్రభుత్వానికి చెప్పాం. అడవులతో పచ్చగా ఉండే ఆదిలాబాద్‌లో క్యాన్సర్ పేషెంట్లు పెరుగుతున్నారని చెప్పినా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఆదిలాబాద్ జిల్లాలో హెల్త్ ప్రొఫైల్‌కు సంబంధించి కమిటీ వేస్తాం. ఆ కమిటీ ద్వారా అన్ని అంశాలపై స్టడీ చేసి నివేదిక ఇస్తాం. ఒక్క రిమ్స్‌లోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని హాస్పిటల్స్‌లో పరిస్థితులు బాగా లేవు. వరంగల్ ఎంజీఎంలో పై కప్పు కూలింది. నాగర్ కర్నూల్‌లో ఎలుకలు కొరికి ఈసీజీ మెషీన్ పనిచేయటం లేదు. కచ్చితంగా అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఫోరెన్సిక్ అడిట్ నిర్వహించాలి’ అని కవిత అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో హెల్త్ కోసం 10 శాతం బడ్జెట్ కేటాయిస్తామన్న సీఎం 5 శాతం మాత్రమే కేటాయిస్తున్నారని కవిత ఆరోపించారు. దాంట్లో సగం జీతాలకే పోతుందని, ఇక మౌలిక సదుపాయాలకు ఆ నిధులు ఏం సరిపోతాయ్? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి నెల రోజులు సమయం ఇస్తున్నామని, ఈ లోగా పెండింగ్ బిల్లులు చెల్లించి...ఈ ప్రాంతంలో రోడ్లు వేయించాలన్నారు. అదే విధంగా ఈ జిల్లాకు ముఖ్యమంత్రి వచ్చి పరిస్థితిని తెలుసుకోవాలని, ఎస్టీల కోసం వస్తున్న ఫండ్స్‌కు లెక్క చెప్పాలన్నారు. ఆషామాషీగా వచ్చి చూసి పోయే పార్టీ కాదు మాది. ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కారం అయ్యే వరకు ఫైట్ చేస్తామన్నారు.



Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.